# Blood Donation Camp

## Dr. Abdul Haq Urdu University, NSS – UNIT.

Honorable C M Sir **Y.S. Jagan Mohan Reddy's Birthday** Celebrations regarding, Blood Donation Camp Conducted by NSS Unit, Association with Indian Red Cross Society, Kurnool (Dist) Branch. University Hon'ble **Vice-Chancellor**, **Prof.Fazul Rahaman** with valuable message the program was started. University **Registrar, Prof.Srinivasulu Bayineni** has given Fruits to Blood Donars. University Principal i/c Dr. J. Mohammad Shafi has given a big hand to Blood donars and supporters. The Organizers of this Camp, University NSS Co-Ordinator i/c Dr.B.Venkatappa, Programme Officer i/c Dr.Ch.Paul Krupakar, members of Teaching and Non-teaching Staff, NSS Volunteers and Students were presented.















**సాక్షి**

### ఉర్దూ వర్సిటీలో రక్తదాన శిబిరం

కర్నూలు కల్చరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీలో గురువారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ పి.ఫజులుర్ రహమాన్‌మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా సమాజ సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బాయినేని శ్రీనివాసులు, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ జేఎండీ షఫీ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటప్ప, ఎన్ఎస్ఎస్ పోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పాల్ కృపాకర్ పాల్గొన్నారు.



రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న వీసీ

Date: 23/12/2022, Edition: Kurnool(Kurnool District), Page: 10
Source : https://epaper.sakshi.com/

**ఈనాడు**
epaper.eenadu.net

### రక్తదాన శిబిరం

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ వర్సిటీలో ఎన్ఎస్ఎస్, రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. వీసీ ఫజుల్ రెహమాన్ మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా బాధితులకు మేలు జరుగుతుందని చెప్పారు. రిజిస్ట్రార్ శ్రీనివాసులు, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ జేఎండీ షఫీ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వెంకటప్ప పాల్గొన్నారు.

Date : 23/12/2022
EditionName : ANDHRA PRADESH( KURNOOL )
PageNo :

**ఆంధ్రప్రభ**

### యువత సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి



రక్తదాన శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు

**కర్నూలు విద్య, డిసెంబర్ 22, (ప్రభ న్యూస్):** యువత సేవా దృక్పథంను అలవర్చుకొని సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.ఫజులుర్ రహమాన్ అన్నారు. గురువారం డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్శిటీ ఎన్.ఎస్.ఎస్. యూనిట్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సిఎం జగన్ జన్మదినంను పురస్కరించుకొని సంయుక్తంగా మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి. ఫజులుర్ రహమాన్ మాట్లాడుతూ సిఎం పుట్టిన రోజును పురస్కరించుకొని ఎన్.ఎస్.ఎస్. యూనిట్ వారు మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయం అన్నారు. విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా సమాజ సేవ కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు సేవ చేయాలని పిలుపునిచ్చారు. రక్త దానం చేయడం వల్ల ఒకరికి జీవితాన్ని ఇచ్చిన వారు అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బాయినేని శ్రీనివాసులు, ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ జె.ఎం.డి షఫి, ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటప్ప, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పాల్ కృపాకర్, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

Date: 23/12/2022, Edition: Karnool, Page: 13
Source : https://epaper.prabhanews.com/